DD9 వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం 17-03-2026

## మేడారంలో వ్యర్థాలు తిని గొర్రెలు దుర్మరణం...!!

- భక్తులుతినగ మిగిలి నవ్వర్థా లు తొలగించలె,,,
- 200గొర్రెలుమేడారం ఏరీయ కు మేతకొచ్చెను,,,
- 100 గొర్రెలు మృతిచెందగ మరొక50 గొర్రెలుఅ స్వస్థత
- మహబూబ్ నగర్ జిల్లామార్టె ల్ మండలమని యజమాను లు తెలిపె

8





# నిర్లక్ష్యం నీడలో పాలెం ప్రాజెక్ట్

### అధికారులకు పట్టని "కంట్రోల్ యూనిట్ "

- గేట్ల నియంత్రణను గాలి కొదిలేశారు
- మరమ్మత్తులపై దృష్టి పెట్టని యంత్రాంగం
- బాగు చేసుకునే పనిలో రైతాంగం
- పరాకాష్టకు నీటిపా రుదల శాఖ నిర్లక్ష్యం
- మంత్రిగారేమో మౌనంగా ఉన్నారు
- కలెక్టర్ గారైన స్పందిస్తారో...లేదో
- పాలెం రైతులకు ఎప్పటికీ శాపమేనా
- సాగునీటి కోసం ప్రమాదంతో రైతుల సహవాసం




పాలెం ప్రాజెక్ట్ ఇప్పటికీ పురిటి నొప్పులు పడుతూనే ఉంది.. వేలాది ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో నిర్మించిన ఈ ప్రాజెక్ట్ అన్నదాతకు అనుకున్న స్థాయిలో ఉపయోగపడుతున్న పరిస్థితి లేదు. పేరుకు ప్రాజెక్టు నిర్మించాలన్న మాటే గాని ప్రతి ఏడాది ఏదో ఒక కారణంతో ప్రాజెక్టుకు సంబంధించిన సాగునీరు పంట పొలాలకు చేరడానికి ఎన్నో అవరోధాలు అడ్డుగా నిలుస్తూనే ఉన్నాయి . కోట్లు వెచ్చించి నిర్మించిన ఈ ప్రాజెక్టు ఏళ్లు గడుస్తున్నా రైతులకు మాత్రం పూర్తిస్థాయి ఫలితాన్ని అందించే పరిస్థితి లేదనేది వాస్తవిక పరిస్థితి.

2

## పేదలను ఆధుకోవడమె లక్ష్యంగ ప్రభుత్వం..!!

- మేడారం ఏరియలో పర్యటిం చినరాష్ట యువజ నకాంగ్రేసు,,
- మృతుడి దశ దిన కర్మకు హజ రై మృతుడి కుటుంబాన్ని పరామర్శ..

6



## యుద్ధం వెంటనే నిలిపివేయాలి..

- యుద్ధం వద్దు - శాంతి ముద్దు.
- పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి..
- మండల సి పి ఐ పార్టీ ఆధ్వర్యంలో.. నిరసన

5





# నిర్లక్ష్యం నీడలో పాలెం ప్రాజెక్ట్

## అధికారులకు పట్టని "కంట్రోల్ యూనిట్ "

పాలెం ప్రాజెక్ట్ ఇప్పటికీ పురిటి నొప్పులు పడుతూనే ఉంది.. వేలాది ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో నిర్మించిన ఈ ప్రాజెక్ట్ అన్నదాతకు అనుకున్న స్థాయిలో ఉపయోగపడుతున్న పరిస్థితి లేదు. పేరుకు ప్రాజెక్టు నిర్మించాలన్న మాటే గాని ప్రతి ఏడాది ఏదో ఒక కారణంతో ప్రాజెక్టుకు సంబంధించిన సాగునీరు పంట పొలాలకు చేరడానికి ఎన్నో అవరోధాలు అడ్డుగా నిలుస్తూనే ఉన్నాయి . కోట్లు వెచ్చించి నిర్మించిన ఈ ప్రాజెక్టు ఏళ్లు గడుస్తున్నా రైతులకు మాత్రం పూర్తిస్థాయి ఫలితాన్ని అందించే పరిస్థితి లేదనేది వాస్తవిక పరిస్థితి.


- అధికార పార్టీ పట్టించుకోదు.
- ప్రతిపక్ష పార్టీలపోరాటాలు లేవు

**వెంకటాపురం,మార్చి 16 (డిడి9 వార్త)**

అన్నదాతకు అండగా ఉండాల్సిన అధికారులు ప్రాజెక్టు నిర్వహణ గాలికి వదిలేశారు.ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని పాలెం వాగు ప్రాజెక్టు (లక్ష్మీ నరసింహ సాగర్) వద్ద అధికారుల నిర్లక్ష్యం పరాకాష్టకు చేరింది. ప్రాజెక్టు గేట్లను నియంత్రించాల్సిన కంట్రోల్ యూనిట్ (కంట్రోల్ యూనిట్ ) నెలల తరబడి మరమ్మతులకు గురై పనిచేయకుండా పోయినా, పట్టించుకునే నాథుడే కరువయ్యారు. దీంతో విధిలేని పరిస్థితుల్లో రైతులే తమ స్వంత పనిముట్లతో, ప్రాణాలకు తెగించి గేట్లను ఆపరేట్ చేస్తున్నారు.

### మరమ్మతుకు నోచుకోని కంట్రోల్ యూనిట్:

ప్రాజెక్టు నుండి సాగునీటిని విడుదల చేయాలన్నా లేదా వరద సమయంలో గేట్లు ఎత్తాలన్నా




కంట్రోల్ యూనిట్ కీలకం. అయితే ప్రస్తుతం ఈ వ్యవస్థ పూర్తిగా మొరాయించింది. దీని గురించి అధికారులకు పలుమార్లు విన్నవించినా, నిధుల కొరత సాకుతోనో లేదా ఇతర కారణాలతోనో కాలయాపన చేస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు

### సొంత పనిముట్లతో సాహసం:

పంటలు ఎండిపోతుంటే చూస్తూ భరించలేక, మండలంలోని పాలెం ప్రాజెక్టు ఆయకట్టు రైతులు తమ ఇళ్ల నుండి తెచ్చుకున్న కడ్డీలు, రాడ్లు, మరియు ఇతర పనిముట్లతో గేట్లను మాన్యువల్‌గా తిప్పుతున్నారు.

ప్రమాదకర స్థితి: గేట్ల వద్ద రక్షణ కవచాలు లేకపోవడం, గ్రీజు లేక తుప్పు పట్టిన యంత్రాలను తిప్పడం వల్ల ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని రైతులు భయాందోళన చెందుతున్నారు.



రైతుల ఆవేదన: "అధికారులు ఏసీ గదుల్లో కూర్చుంటున్నారు, మేము ఇక్కడ ప్రాణాలు పణంగా పెట్టి నీటి కోసం కొట్లాడుతున్నాం. ఒక్క అడుగు తప్పినా ప్రాజెక్టులో పడిపోయే ప్రమాదం ఉంది," అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

"ప్రభుత్వం జీతాలు తీసుకుంటున్న అధికారులు చేయాల్సిన పనిని మేము చేస్తున్నాం. కంట్రోల్ యూనిట్ బాగు చేయకపోతే రేపు ఏదైనా విపత్తు వస్తే ఎవరు బాధ్యత వహిస్తారు?" – స్థానిక రైతు.



### తక్షణమే స్పందించాలి:

పాలెం ప్రాజెక్టు కింద వేలాది ఎకరాల పంట ఆధారపడి ఉంది. ఈ కంట్రోల్ యూనిట్ సమస్యను తక్షణమే పరిష్కరించకపోతే, అది కేవలం సాగునీటి సమస్యే కాకుండా పెద్ద ప్రమాదానికి దారితీసే అవకాశం ఉంది. జిల్లా కలెక్టర్ గారు మరియు నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని వెంకటాపురం మండల రైతాంగం డిమాండ్ చేస్తోంది.

# కార్పొరేషన్ పరిధిలోని యూజీడీల నిర్మాణంపై విచారణ జరపాలి.

- **విచారణ పూర్తవనంతవరకు బిల్లులు ఆపాలని ప్రజావాణి లో ఫిర్యాదు చేసిన సిపిఐ కార్పొరేటర్ మార్కపురి సూర్య.**

**డిడి9వార్త / రామగుండం మర్చి 17:**

రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ట్రాన్స్ఫర్ డ్యూటీ ఫండ్స్ కి సంబంధించిన 13 కోట్ల 70 లక్షల రూపాయలను అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు సంబంధించి ఏడు ప్యాకేజీలుగా టెండర్లకు పిలవడం జరిగింది అందులో జరిగిన అవినీతిపై విచారణ జరిపి విచారణ జరిగేంతవరకు అట్టి బిల్లులు చెల్లించ కుండా చర్యలు తీసుకోవాలని అవినీతికి కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 41 వ డివిజన్ కార్పొరేటర్ మార్కపురి సూర్య ఈ రోజు పెద్దపల్లి లో జరిగిన ప్రజావాణి లో కలెక్టరేట్ ఏ.ఓ,కి వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా మార్కపురి సూర్య మాట్లాడుతూ "రామగుండం నగరపాలక సంస్థ లో ట్రాన్స్ఫర్ డ్యూటీ ఫండ్స్ కి సంబంధించిన 13 కోట్ల 70 లక్షల రూపాయలకు సంబంధించిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల నిమిత్తం ఏడు ప్యాకేజీలుగా టెండర్ల పిలవడం జరిగిందని కానీ రామగుండం కార్పొరేషన్ లో గల కాంట్రాక్టర్లు సిండికేట్ గా మారి 0.5 టు 1.5% లెస్ పర్సంటేజ్ తో ఆ పనులను దక్కించుకోవడం వెనుక అధికారులు కాంట్రాక్టర్లు భారీ అవినీతికి పాల్పడ్డట్టుగా స్పష్టంగా కనిపిస్తుందని వారు ఆరోపించారు. అంతేకాకుండా ఇట్టి టెండర్ పనులు ఆర్సిసి పైపులు వినియోగించడంతోపాటు అండర్ గ్రౌండ్ డ్రైనేజీని నాణ్యతతో నిర్మించడం చాంబర్లను నాణ్యతతో కట్టాలని వర్క్ ఆర్డర్ ఇచ్చినప్పటికీ అట్టి టెండర్స్ పొందిన కాంట్రాక్టర్లు నాసిరకం పనులు నిర్వహించారని ఆర్సీసీ పైపులకు బదులుగా మట్టి పైపులను వాడి నాణ్యత ప్రమాణాలను పాటించకుండా యూజీడీలు నిర్మించారని సూర్య ఆరోపించారు.వాస్తవంగా సి.డి. ఎం.ఏ నిబంధనల ప్రకారం ట్రాన్స్ఫర్ డ్యూటీ ఫండ్స్ కార్మికుల జీతభత్యాలకు గాని మున్సిపల్ ఎమర్జెన్సీ వ్యవహారాలకు గాని వాడాల్సి ఉన్నప్పటికీ కమిషన్లకు ఆశపడి ఇంజనీరింగ్ విభాగం ఉన్నతాధికారులు కార్పొరేషన్ లో గల ట్రాక్టర్లు కుమ్మక్కై ఆ యొక్క డబ్బును అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు ఏడు ప్యాకేజీలుగా కేటాయించే విధంగా చేసుకొని అతి తక్కువ లెస్ పర్సెంటేజ్ తో ఈ పనులు దక్కించుకోవడం జరిగిందని అన్నారు. అలా దక్కించుకోవడం వల్ల ఇటు కార్పొరేషన్ కు అటు ప్రభుత్వ ఆదాయానికి నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి రామగుండం కమిషనర్ ఇట్టి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలపై పూర్తిస్థాయి విచారణ చేపట్టి క్వాలిటీ కంట్రోల్



విభాగంతో నాణ్యత ప్రమాణాలు చెక్ చేయడంతో పాటు ఈ అవినీతిలో భాగస్వామ్యమైన అధికారుల పైన కాంట్రాక్టర్ల పైన చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ విచారణ పూర్తయినంతవరకు ఇట్టి బిల్లులను చెల్లించకుండా ఉండాలని సూర్య డిమాండ్ చేశారు. ఒకవేళ అధికారులు అట్టి బిల్లులు చెల్లిస్తే రేపు శాఖాపరమైన న్యాయపరమైన చర్యలకు బలికాక తప్పదని సూర్య హెచ్చరించారు.



# రాంపల్లి గ్రామంలో సైబర్ మోసాలు, రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం.

**డిడి9వార్త / రామగుండం మర్చి 17:**

గ్రామీణ ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంపొందించి నేరాలను నివారించేందుకు పెద్దపల్లి రూరల్ ఎస్ఐ మల్లేశ్ ఆధ్వర్యంలో రాంపల్లి గ్రామంలో సైబర్ మోసాలు,రోడ్డు భద్రత మరియు రాష్ & నెగ్లిజెంట్ డ్రైవింగ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సీఐ మాట్లాడుతూ ప్రజలు పోలీసులతో సహకరిస్తూ చట్టాలను పాటిస్తే నేరాలను సమర్థవంతంగా తగ్గించవచ్చని తెలిపారు.గ్రామస్థులకు సైబర్ నేరాల నుండి ఎలా జాగ్రత్తపడాలి, అనుమానాస్పద ఫోన్ కాల్స్,ఓటీపీలు, లింకులు ఇతరులతో పంచుకోకూడదని వివరించారు.అదే విధంగా రోడ్డు భద్రతా నియమాలు పాటించడం,హెల్మెట్ వినియోగం ,అతివేగం మరియు నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు.ప్రజలు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ తమ ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు. గ్రామంలో మద్యపానం నిషేధం అమలు చేయాలని,బెల్ట్ షాపులు నిర్వహించకూడదని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.గ్రామ అభివృద్ధి మరియు ఆరోగ్యకరమైన వాతావరణం కోసం తీసుకున్న ఈ నిర్ణయాన్ని పోలీసులు అభినందించారు.రాంపల్లి గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని మిగతా గ్రామాలు కూడా మద్యపాన నిషేధం అమలు చేయడంతో పాటు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సీఐ కోరారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రూరల్ ఎస్ఐ మల్లేశ్ ఆధ్వర్యంలో పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, పెద్దపల్లి ఎంపీడీఓ, పీహెచ్‌సీ డాక్టర్, పోలీస్ సిబ్బంది మరియు సుమారు 200 మంది గ్రామస్థులు పాల్గొన్నారు.

# నూకాంబిక అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు.

- **అన్నదాన కార్యక్రమం నిర్వహించిన -కమ్మల విమల, సత్యనారాయణ శర్మ కుటుంబ సభ్యులు.**

**డిడి9వార్త / పెద్దపల్లి మర్చి 17:**

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టి టి ఎస్ అంతర్గాం గ్రామ దేవత అయినటువంటి శ్రీనుకాంబిక అమ్మవారిని ప్రతి ఏటా ఎంతో గొప్పగా పూజలు నిర్వహించి చివరి రోజున మాలాధారణ వేసుకున్న భక్తులు చూలాలు వేసుకొని ఊర్లో వాడవాడల తిరుగుతూ గ్రామం మొత్తం ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది. దీనిలో భాగంగానే ఉదయం వేద బ్రాహ్మణులు కమ్మల విమల _ సత్యనారాయణ, ఫణిదర్ శర్మ ,వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది అనంతరం పూజా కార్యక్రమాలకు వచ్చినటువంటి భక్తులకు గ్రామ ప్రజలకు స్వాములకు కమ్మల విమల _ సత్యనారాయణ శర్మ వారి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వేద బ్రాహ్మణులు కమ్మల విమల _ సత్యనారాయణ శర్మ దంపతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నదాతలు కమ్మల విమల _ సత్యనారాయణ శర్మ ,శశిధర్ శర్మ, జగదీష్ శర్మ, పనిధర్ శర్మ, దంపతులు వారి కుటుంబ సభ్యులు, గ్రామ సర్పంచ్ ఆంగోత్ రవికుమార్ నాయక్, ఉప సర్పంచ్ ఉష, ఆలయ కమిటీ చైర్మన్ జమ్ముల రామారావు, ప్రధాన కార్యదర్శి మురుగేషన్ రాజేష్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# రైతుబంధు రైతులకు అందేనా

- **బిఆర్ఎస్ మల్లంపల్లి మండల యూత్ అధ్యక్షుడు మొర్రి రాజుయాదవ్**

**డీ డీ 9 వార్త, ములుగు :**



రైతులకు రైతుబంధు ప్రకటనలతోనే సరిపోతుంది మున్సిపల్ ఎన్నికలు అయిపోగానే వేస్తామని చెప్పి ఇప్పటివరకు కూడా రైతుబంధు వేయకుండా రైతులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఈ యాసంగి పనుల సీజన్ పూర్తికావస్తున్న కూడా పెట్టుబడి సాయం అందక రైతులు అనేక ఇబ్బందులు పడడం జరుగుతుందని రైతులకు పెట్టుబడి సాయం ఎప్పుడు అందుతుందని రైతుబంధు నిధులను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు మొర్రి రాజుయాదవ్ కోరుతూ కెసిఆర్ ఉన్నప్పుడు రైతులకు సకాలంలో రైతులకు రైతుబంధు మరియు ఎరువులు సకాలంలో అందేవి కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు నానా రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని మున్సిపల్ ఎన్నికల ఓట్ల కోసమే కోడ్ ముగిసిన వెంటనే రైతుబంధు నిధులు విడుదల చేస్తామని చెప్పి ఇప్పటివరకు కూడా నిధులు విడుదల చేయకపోవడం ద్వారా రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. రైతులను ఇబ్బంది పెట్టే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం ఎలా అవుతుందని ప్రశ్నించారు. ఎన్నికల వేళ పదిహేను వేలు ఇస్తామని నమ్మబలికి తీరా ఎన్నికలు ముగిశాక 12వేల రూపాయలు మాత్రమే ఇచ్చి మోసం చేసిందన్నారు. ఆ 12వేల రూపాయలు కూడా వ్యవసాయ పనుల సందర్భంగా ఇవ్వక రైతులను నట్టేట ముంచిన ఈ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వంగానే ప్రజలు చూస్తున్నారనే విషయాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెలుసుకోవాలన్నారు. అలాగే విత్తనాలు ఎరువులు కొనుగోలు సమయానికి డబ్బులు అందక అధిక మిత్తికి డబ్బులు తీసుకువచ్చి మరి వ్యవసాయం చేయడం జరుగుతుంది. కావున ప్రభుత్వం తక్షణమే రైతుబంధు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. వెంటనే రైతుల ఖాతాల్లో అన్ని విడతల రైతు బంధు డబ్బుకు జమ చేయకపోతే బిఆర్ఎస్ పార్టీ రైతులకు మద్దతుగా పెద్దఎత్తున పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

# ఇంచెంచెర్వుపల్లిలో గ్రామపంచాయితీ భవనానికి భూమిపూజ

**డీ డీ 9 వార్త, ములుగు :**

ములుగు జిల్లా, వెంకటాపూర్ మండలం, ఇంచెంచెర్వుపల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయితీ భవన నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. గ్రామ సర్పంచ్ ఇశా, ఉప సర్పంచ్ సరిత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సునీత, రాజు, చంద్రు, మురళి, ప్రవళిక, స్రవంతి, సంపత్ పాల్గొన్నారు. ఈకార్యక్రమానికిపంచాయితీకార్యదర్శి మద్ది మహేందర్,గ్రామపంచాయితీ సిబ్బంది, విలేజ్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండర్ కామ అశోక్, నిఘా పత్రిక ములుగుజిల్లాస్టాఫ్‌రిపోర్టర్‌బుద్దేరాజు హాజరైశుభాకాంక్షలుతెలిపారు.గ్రామ పెద్దలు,యువత పెద్దసంఖ్యలోపాల్గొని కార్యక్రమాన్నివిజయవంతం చేశారు. నూతన గ్రామపంచాయితీ భవనం నిర్మాణం పూర్తయితే గ్రామ ప్రజలకు మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేశారు.



# భూములను త్యాగం చేసిన రైతన్నలను విస్మరించిన బీటీపీఎస్ యంత్రాంగం..

- **నిర్వాసిత ప్రజలకు మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం మరియు ప్లాంట్ యాజమాన్యం వైఫల్యం..**
- **ప్రజావాణిలో అదనపు కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన మాజీ జెడ్పీటీసీ..**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని భద్రాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణం లో భూములు ఇచ్చిన రైతులకు అన్యాయం జరుగుతుందని, బీటీపీఎస్ యంత్రాంగం అన్నదాతల గ్రామాలలో ప్రజలకు మౌలిక ఏర్పాట్ల లో ప్రభుత్వం, తోపాటు ,ప్లాంట్ యాజమాన్యం ఘోరంగా వైఫల్యం చెందిందని, మణుగూరు మాజీ జడ్పీటీసీ శ్రీమతి పాల్వంచ దుర్గ అన్నారు.ఈ మేరకు ఆమె సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ విద్యాచందన కు వినతిపత్రం సమర్పిం చారు. అనంతరం దుర్గ మాట్లాడుతూ, భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ (BTPS) స్థాపన సమయంలో భూములు కోల్పో యిన ప్రభావిత గ్రామాల్లోని భూ నిర్వాసితులకు, అలాగే,చిక్కుడుగుంట గ్రామ ప్రజలు తమ భూములు, ఇళ్లు, ఆలయాలు, జీవనాధారాలు త్యాగం చేశారని, కానీ ఇప్పటికీ ప్రభుత్వం, మరియు ప్లాంట్ యాజ మాన్యం ఇచ్చిన హామీలు అమలు నేటి వరకు అమలు కాక నీటి మూటలుగా కూడా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజ లు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు, తాగునీటి కొరతను తొలగించేం దుకు బీటీపీఎస్ యాజమాన్యం ఏర్పాటు చేసిన నీటి ట్యాంకులు ప్ర జలకు ఉప యోగపడకుండా నిర్వీ ర్యమైపోయాయన్నారు. గోదావరి నది నుండి వచ్చే కలుషిత నీరు తాగి ప్రభావిత గ్రామాల ప్రజలు అనారో గ్యానికి గురవుతున్నారని, ప్రజలకు ఉపయోగించాల్సిన సి ఎస్ ఆర్ నిధులు పక్క జిల్లాలకు తరలిపో తున్నాయని ఆరోపించారు. ఓ వైపు ప్లాంట్ నుండి వెలువడే ఫ్లయాష్, దుమ్ము, ఉద్గారాల వల్ల గ్రామస్తులు శ్వాసకోశ వ్యాధులు, చర్మవ్యాధు లతో పాటు, పంటల నష్టం వంటి ఇబ్బందులు పడుతున్నారన్నారు. మరోవైపు మణుగూరు నుండి ఎటురు నాగారం ప్రధాన రహదారి, గ్రామ అంతర్గత రహ దారులు దారుణంగా ఉన్నాయ న్నారు. రోజువారీ ప్రయాణం ప్రాణహానికరంగా మారింద ని,మౌలిక వసతుల లోపంతో కనీసం వీధి దీపాలు కూడా వెలగని పరిస్థితి నెలకొందన్నారు. గ్రామా లలో అపరిశుభ్ర వాతావరణంతో చెత్త, దోమల సమస్యలతో ప్రజల కంటినిండా నిద్రపోని పరిస్థితి ఉందని ఇదేనా పాలకుల ఇచ్చిన అభివృద్ధి అని ఆమె ప్రశ్నించారు. ఇప్పటికైనా పంచాయతీ అధి కారులు ప్లాంట్ యాజమాన్యం స్పందించి గ్రామస్తుల సమస్యలను పరిష్కరించేందుకు పక్కా ప్రణా ళికలు రూపొందించి యాజ మాన్యం అందించే సి ఎస్ ఆర్ నిధులను నిర్వాసితుల గ్రామా లకు వినియోగించాలని, దుర్గ డిమాండ్ చేశారు.



# జిల్లాస్థాయి బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు.

- **జిల్లాస్థాయి బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు.**
- **బాలల హక్కుల పరిరక్షణ మనందరి బాధ్యత.**
- **అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావు**

**డీ డీ 9 వార్త, ములుగు :**




ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాలలో భాగంగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా స్థాయి బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సమావేశము ను జిల్లా సంక్షేమ అధికారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు హాజరై మాట్లాడుతూ మన జిల్లాలో నూతనంగా జిల్లా బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ జిల్లా బాలల పరిరక్షణ కమిటీ జిల్లా కలెక్టర్ చైర్మన్ గా 14 మంది జిల్లా అధికారులు సభ్యులుగా ఉంటారన్నారు. జిల్లాలో ఉన్న మండల, గ్రామ, వార్డు బాలల పరిరక్షణ కమిటీలను సమన్వయం పరుస్తూ జిల్లాలోని బాలలకు సంబంధించిన సమస్యలు పరిష్కరిస్తుందని అన్నారు. జిల్లాలోని బాలల రక్షణ పై అవగాహన కల్పించడం, ఆరు సంవత్సరాల పైబడిన బాలలందరూ బడికి వెళ్లేలా చూడడం, బడి మానివేసిన పిల్లలను గుర్తించి వారిని తిరిగి బడిలో చేర్పించడం, బాలల హక్కులకు సంబంధించిన చట్టాలపై అవగాహన కల్పించడం, గ్రామ సభల్లో బాలల గురించి చర్చించేలా చూడటం, బాల్యవివాహాల వల్ల, పిల్లలను పనిలోకి పంపించడం వల్ల ఎదురయ్యే అనర్థాలను గుర్తించి అవగాహన కార్యక్రమాల నిర్వహిస్తూ జిల్లాలోని అన్ని గ్రామాల ను బాలల స్నేహపూర్వక గ్రామంగా, బాలల ఆదర్శ గ్రామాలుగా మార్చేందుకు కృషి దిశగా జిల్లా బాలల పరిరక్షణ కమిటీ చర్యలు తీసుకుంటుందని తెలిపారు. జిల్లాలోని బాలల హక్కుల సంరక్షణ కొరకు పని చేసే జిల్లా బాలల పరిరక్షణ విభాగం చైల్డ్ హెల్ప్ లైన్ తదితర సంస్థలని పర్యవేక్షిస్తూ ఉన్నతమైన సేవలను బాలలకు అందేలాగా ఈ కమిటీ చూస్తుం దనీ జిల్లా సంక్షేమ అధికారిని ప్రేమ లత తెలిపారు. జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె ఓంకార్ మాట్లా డుతూ ఇప్పటివరకు జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్ ద్వారా జిల్లాలో చేపట్టిన వివిధ కార్యక్రమాలను కమిటీ సభ్యులకు వివరించారు. అనంతరం అదనపు కలెక్టర్ కమిటీ సభ్యు లతో కలసి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వివిధ జిల్లా అధికా రులు జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల తక్షణ పరిష్కారమే లక్ష్యం

- **ఎస్పీ సంకీర్త్**

**భూపాలపల్లి మార్చి 16 ( డిడి 9 వార్త )**



ప్రజల నుంచి వచ్చే సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యమని ఎస్పీ సంకీర్త్ అన్నారు.జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో సోమవారం నాడు ప్రజాదివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల సమస్య లను శ్రద్ధగా విని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు తక్షణ సూచనలు చేశారు. ఫిర్యాదుల పై వెంటనే స్పందిస్తూ, సంబంధిత పోలీస్ స్టేషన్ల సిఐలు, ఎస్ఐలతో నేరుగా మాట్లాడి, సమస్యల పరిష్కారానికి అవసరమైన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించు కోవాలని సూచించారు. చట్టబ ద్ధమైన విధానంలోనే ప్రజలకు న్యాయం జరు గుతుందని, శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు మరింత చేరువగా ఉండడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి సోమవారం ప్రజాదివాస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత అధికారుల సహకారంతో వాటిని పరిష్కరిస్తున్నామని, ప్రజల సమస్యలను తక్షణ మే పరిష్కరించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పు డూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు.

# దేశ అభివృద్ధికి జనాభా గణన కీలకం

**డీ డీ 9 వార్త, ములుగు :**

దేశాభివృద్ధి, ప్రభుత్వ పథకాల సమర్థవం తమైన అమలుకు జనాభా గణన-2027 కీలకమని అధికారులు తెలిపారు. జనగణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహిం చేందుకు సంబంధిత అధికారులకు రెండో రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం జిల్లా కేంద్రం లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదేశాల మేరకు ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. హైదరాబాద్‌లోని డైరెక్టర్ ఆఫ్ సెన్సెస్ ఆపరే షన్స్ కార్యాలయానికి చెందిన గణాంక అధి కారులు హోబాలాల్, సరళ శిక్షణ ఇచ్చారు. జిల్లాలో జనాభా గణన-2027 నిర్వహణకు సంబంధించి జిల్లా, మండల, మున్సిపల్ స్థాయి అధికారులకు గణన ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈసారి దేశంలో తొలిసారిగా జనాభా గణనను డిజిటల్ విధానంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. మొబైల్ యాప్‌లు, వెబ్ పోర్టల్‌ల ద్వారా గణన ప్రక్రియ చేపట్టనున్నట్లు వివరించారు. అదేవిధంగా ప్రతి మండలంలోని రెవెన్యూ గ్రామాలు, పట్టణాల్లోని వార్డులను గణన బ్లాకులుగా విభజించే విధానం, గణన నిర్వహణకు సంబంధిం చిన విధానాలపై అధికారులకు శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనాభా లెక్కల అధికారి సి పి ఓ ప్రకాష్, గణాంక అధికారి లాల్, అన్ని మండలాల తహసిల్దార్ లు, ఎంపీడీవోలు, కంప్యూ టర్ ఆపరేటర్లు సంబంధిత అధికారులు, తదితరు లు పాల్గొన్నారు.

# యుద్ధం వెంటనే నిలిపివేయాలి.. యుద్ధం వద్దు - శాంతి ముద్దు

- **పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి..**
- **మండల సి పి ఐ పార్టీ ఆధ్వర్యంలో.. నిరసన**

**మణుగూరు. మార్చి 16(డి డి 9వార్త )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు. యుద్ధం వెంటనే నిలిపివేయాలని,యుద్ధం వద్దు_ శాంతి ముద్దు, పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని, డిమాండ్ చేస్తూ సీపీఐ పార్టీ జాతీయ ,రాష్ట్ర కమిటీలు ఇచ్చిన పిలుపు మేరకు..సోమవారం నాడు మణుగూరు ప్రధాన రహదారి సిపిఐ కార్యాలయం ఎదుట ఎర్రజెండా చేత పట్టుకొని, గ్యాస్ ధరలు తగ్గించాలి, యుద్ధం వద్దు _శాంతి ముద్దు అంటూ నినాదాలు చేస్తూ పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి మాట్లాడుతూ.. ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను వెంటనే ఆపాలని యుద్ధం మూలంగా అనేకమంది ప్రజల ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రాణ నష్టమే కాకుండా అన్ని రకాలుగా ఆర్థికంగా,మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని దేశాల ఆధిపత్య పోరాటం కోసం అమెరికా సామ్రాజ్యవాదం ట్రంప్ చేస్తున్న కుటిల రాజకీయాలకు స్వస్తి పలకాలని, ఐక్యరాజ్యసమితి వెంటనే జోక్యం చేసుకోవాలని దేశాల మధ్య సమన్వయం కొరవడి ఆధిపత్య పోరాటం జరుగుతుందని దీనివలన భవిష్యత్ తరాలకు ఇబ్బందులు తప్పవు అన్నారు.ఇప్పటికే యుద్ధం మూలంగా దేశంలో అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ముఖ్యంగా గ్యాస్ నిల్వలు పూర్తిగా పడిపోయాయని ప్రధానంగా ఎల్పిజి గ్యాస్ దొరకక అనేక హాస్టల్స్, కళాశాలలో హోటల్స్ పూర్తిగా మూసివేసే పరిస్థితి వచ్చిందని, ఒక గ్యాస్ ధర విపరీతంగా పెరిగిపోయిందని, ఇండ్లలో మహిళలు గ్యాస్ దొరకదేమైనా భయంతో అనేక ఆందోళన చెందుతున్నారని, భవిష్యత్తులో అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు పెట్రోల్ డీజిల్ కూడా పెరిగే ప్రమాదం ఉందని, వీటన్నింటికీ యుద్ధమే కారణమని ఇప్పటికైనా దేశ ప్రధాని నరేంద్ర మోడీ దీనిపై జోక్యం చేసుకోవాలని, ఐక్యరాజ్యసమితి ద్వారా శాంతి చర్చలు జరిపి యుద్ధాన్ని నిలిపివేసేలా చర్యలు చేపట్టాలని, అప్పుడే అందరికీ మంచి జరుగుతుందని ప్రపంచ శాంతి చేకూరుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారి మాట్లాడుతూ..గతంలో మొదటి ప్రపంచ యుద్ధం రెండవ ప్రపంచ యుద్ధం పర్యవసానం ఇప్పుడు అనుభవిస్తున్నామని యుద్ధం ప్రపంచ వినాశనాన్ని కోరుకుంటుందని తక్షణమే ప్రధానమంత్రి జోక్యం చేసుకొని యుద్ధాన్ని ఆపే చర్యలు చేపట్టాలని అప్పుడే ప్రజలందరికీ మంచి చేకూరుతుందని ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులతో భారత్ సతమతం అవుతుందని ప్రధాని నరేంద్ర మోడీ వెంటనే యుద్ధ నివారణ చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. గ్యాస్ ధరలను తగ్గించి అందరికీ అందుబాటులో తీసుకొచ్చి విధంగా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, జిల్లా సమితి సభ్యులు ఎడారి రమేష్, ఏఐటీయూసీ మండల గౌరవ అధ్యక్షులు తోట రమేష్,రైతు సంఘం జిల్లా నాయకులు మంగి వీరయ్య, వి నాయుడు, మహిళా సమైక్య మండల అధ్యక్ష కార్యదర్శులు బోలగాని సమ్మక్క,కోడిమెళ్ళసుజాత మాజీ సర్పంచ్ బాడిష సతీష్, కార్యవర్గ సభ్యులు అదెర్ల రాములు, బొజ్జ సదానందం, ఏఐటీయూసీ కోశాధికారి కొత్తపల్లి సీతారాములు,కన్నెబోయిన ప్రసాద్, నోముల రవి. ,గోపిశెట్టి శివయ,, బోశెట్టి సంపత్,యాకూబ్, శ్రీకాకుళం వీరమల్లు, RTC మురళి,రంజిత్ పైడయ్య రవి శ్రీను బాబురావు వెంకన్న నరసింహారావు నరసయ్య బాబురావు, శీను లక్ష్మణ్,సుశీల, అదెర్ల రేణుక,యశోద,రమణ,దేశబోయిన నరేష్,దేశబోయిన సహదేవ్,నోముల రమేష్,పల్లపు వెంకటేశ్వర్లు ,నాగరాజు,దుర్గ తదితరులు పాల్గొన్నారు.





## చిన్ననాటి మిత్రుడికి మరియు చైర్పర్సన్ కు పదవ తరగతి స్నేహితుల చే ఘన సన్మానం.

**డీ డీ 9 వార్త, ములుగు :**

ఈరోజు ములుగు మున్సిపల్ లో 9 వ వార్డు కౌన్సిలర్ గా *శ్రీమతి శ్రీ గండ్రకోట వాణి కుమార్ యొక్క చిన్ననాటి పదవ తరగతి స్నేహితులైన ములుగు బాలుర ఉన్నత పాఠశాలలో 199192 విద్యా సంవత్సరం వరకు కలిసి *చదువుకున్న పదవ తరగతి విద్యార్థులు అదేవిధంగా మరో మిత్రుడు చింత నిప్పుల రవి యొక్క అన్న వదినలైన చింత నిప్పుల బిక్షపతి చంద్ర కళలకు చిరు ఆత్మీయ అభినందన సత్కారం నిర్వహించడం జరిగింది.కుమార్ .... మాలో ఒకడిగా ఈ స్థాయికి చేరుకోవడం ములుగు అభివృద్ధికి శుభసూచకం గా భావిస్తున్నామన్నారు. మా తో చదువుకున్న మా స్నేహితుడైన గుండ్రకోట కుమార్ వారి శ్రీమతి కౌన్సిలర్గా గెలవడం మరియు స్నేహితుడైన చింతనిప్పుల రవి వాళ్ళ వదిన అన్న చంద్రకళ బిక్షపతి గార్లు మున్సిపల్ చైర్పర్సన్ గా ఎంపిక కావడం మా అందరికీ అభినందనీయమని అన్నారు. అందరికీ చాలా గర్వకారణం ఆనందంగా ఉందని అందరూ అభినందనలు తెలియజేశారు. ములుగును



తెలంగాణలో అభివృద్ధి పథంలో ముందంజలో నిలిపి ఏజెన్సీ జిల్లాగా ఉన్నటువంటి ములుగును ముందు వరుసలో ఉంచాలని అందరూ ముక్తకంఠంతో కోరారు. దానికి చైర్పర్సన్ గారు మరియు కౌన్సిలర్ గార్లు తప్పకుండా ములుగును అభివృద్ధి పరంగా ముందంజలో ఉంచే విధంగా కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. చిరు సత్కారానికి సహకరించిన చైర్పర్సన్ కి కౌన్సిలర్ కుమార్ కు అభినందనలు మరియు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, గంగాధర్,విజేందర్, రవి శివరాజు, సదానందం పోషన్న, శ్రీనివాస్, కృష్ణారెడ్డి, మల్లయ్య, ఆదిల్ మరియు సలీం మొదలగు వారు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన: వ్యాల్ల హరీష్ రెడ్డి.

- **ఆటో యూనియన్ నాయకుడి కూతురు వివాహానికి చేయూత.**

**డిడి9వార్త రామగుండం మర్చి 17:**

రామగుండం నియోజకవర్గంలో సోమవారం జరిగిన పలు వివాహాలకు వి హెచ్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు హరీష్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా గోదావరిఖని ఆటో యూనియన్ నాయకులు ఈర్ల ఐలయ్య కుమార్తె వివాహానికి హాజరై వివాహ ఖర్చులకు 20వేల రూపాయలు ఆర్థిక చేయూతనందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్ల సంక్షేమానికి, పేద ఆటో డ్రైవర్లకు అండగా అన్ని విధాలుగా చేయూతనందిస్తానని పేర్కొన్నారు. ఈ కారాయక్రమంలో బి ఆర్ ఎస్,అధికార ప్రతినిధి జాహిద్ పాషా, కడార్ల శ్రీధర్, మాటేటి రాజేశం, బండి రాజు, ఎల్కపల్లి అంజయ్య, ఎంపెల్లి నారాయణ, బూరుగు వంశీ, క్రిష్ణ, కొండా సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ సమస్యల పరిష్కారానికి ప్రజావాణి మంచి వేదిక:

- **సర్పంచ్ బానోతు నిర్మల వెంకన్న**

**గోవిందరావుపేట, మార్చి 16 ( డి డి 9 వార్త ):**

గాంధీనగర్ గ్రామపంచాయతీ లో సర్పంచ్ బానోతు నిర్మల వెంకన్న ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి విద్యుత్ శాఖ నుండి లైన్ ఇన్స్పెక్టర్ రామచందర్, పోలీసు శాఖ నుండి విలేజ్ పోలీస్ ఆఫీసర్ నరోత్తం రెడ్డి, హాజరై గ్రామ ప్రజల సమస్యలను విన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ బానోతు నిర్మల వెంకన్న మాట్లాడుతూ గ్రామస్తులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడానికి ప్రజావాణి మంచి వేదిక అని పేర్కొన్నారు. గ్రామ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి భారతి, ఉప సర్పంచ్ వల్లపు మహేష్, వార్డు సభ్యులు కూరాకుల సురేష్, లాకావత్ ఈర్య, లిక్కి కుమారస్వామి తదితరులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.






# పేరూరులో ఉచిత మెగా వైద్య శిబిరం 130 మందికి వైద్య పరీక్షలు

**వాజేడు, మార్చి 16 (డీడీ9 వార్త):•**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని పేరూరు గ్రామపంచాయతీ సర్పంచ్ గొడ్డే సరోజిని ప్రారంభించారు. ప్రత్యేక వైద్య నిపుణుల సేవలతో నిర్వహించిన ఈ శిబిరంలో మొత్తం 130 మంది రోగులను పరీక్షించి అవసరమైన చికిత్సలు అందించారు. స్త్రీ రోగ నిపుణురాలు డాక్టర్ విద్యారాణి గర్భిణీ స్త్రీలను పరీక్షించి ఎక్కువ మందిలో రక్తహీనత ఉన్నట్లు గుర్తించారు. పోషకాహారం తీసుకోవడం తో పాటు సూచించిన ఐరన్ మాత్రలు వాడాలని ఆమె సూచించారు. బాలల వైద్య నిపుణుడు డాక్టర్ జనార్ధన్ చిన్న పిల్లల్లో ఎక్కువగా జలుబు, దగ్గు సమస్యలు కనిపిస్తున్నాయని, తగిన జాగ్రత్తలు తీసుకుంటే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. సాధారణ వైద్య నిపుణుడు డాక్టర్ అత్యూమ్ కుమార్ జీవనశైలి మార్పులు, వయస్సు పెరగడం వలన హైపర్ టెన్షన్, డయాబెటిస్ వంటి వ్యాధులు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. శరీర వ్యాయామం, యోగా చేయడం తో పాటు సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించారు. దంత వైద్య నిపుణుడు డాక్టర్ హరీష్ మాట్లాడుతూ దంత సమస్యలు ప్రారంభ దశలోనే గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని, సమస్యలు ఉంటే జిల్లా ఆసుపత్రికి రావాలని సూచించారు. కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ రచన కంటి సమస్యలు ఉన్న వారిని గుర్తించి చికిత్సలు చేయించుకోవాలని, అవసరమైతే మెరుగైన వైద్యం కోసం జిల్లా ఆసుపత్రికి రావాలని సూచించారు. ఎముకల వైద్య నిపుణుడు డాక్టర్ రాజకుమార్ ఎముకలకు సంబంధించిన సమస్యలు ఉన్నవారు కాల్షియం అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సరోజిని, ఉప సర్పంచ్ తాడూరి సంపత్, వార్డు సభ్యులు శరత్, అరికెళ్ల కౌసల్య, గుడ్డే వరలక్ష్మి, కురుసం సాయిబాబు, తౌరెం శ్రీనివాసరావు, కత్తెర సౌజన్య, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. అలాగే పేరూరు వైద్యాధికారి డాక్టర్ తరుణ్, హెచ్ఈఓ వేణు గోపాలకృష్ణ, హెచ్ఏ (ఎం) శ్రీను, తిరుపతి, జయంతిలాల్, ఏఎన్ఎంలు శారద, రాజ్యలక్ష్మి, సుమలత, నర్సింగ్ ఆఫీసర్ రమాదేవి, ఫార్మసీ ఆఫీసర్ సతీష్ తదితరులు హాజరయ్యారు.





# "జాతీయ సేవారత్న" అవార్డ్ అందుకున్న ఐటిసి ఉద్యోగి తోకల రమేష్..

- **బి ఎస్ ఎ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా అందజేత.**

**మణుగూరు. మార్చి 16(డి డి 9వార్త)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండలం మల్లెలమడుగు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబంలో జన్మించిన తోకల రమేష్ ప్రముఖ కోలాటం మాస్టర్.. బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు, సెలక్షన్ కమిటీ చైర్మన్ నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా, ఆదివారం తిరుపతిలో సౌత్ ఇండియా బహుజన రైటర్స్18 వ నేషనల్ కాన్ఫరెన్స్ ను ఘనంగా ఏర్పాటు చేసారు...2026 సంవత్సరంకు గాను తోకల రమేష్ కు నేషనల్ సేవా రత్న అవార్డు వరించింది. వివరాల్లోకి వెళ్తే..ఆయన స్వగ్రామం ఇల్లందు. ఆయన జన్మస్థలం. తోకల నరసమ్మ - వెంకన్న దంపతులకు జన్మించిన ముగ్గురు కుమారులలో మొదటి సంతానంగా రమేష్ జన్మించారు. చిన్న వయసులోనే, కేవలం అయిదేళ్ల ప్రాయంలో తండ్రిని కోల్పోయినా, తల్లి నరసమ్మ అండతో జీవిత పోరాటాన్ని ధైర్యంగా ఎదుర్కొంటూ ఎదిగారు. మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన పాఠశాల విద్యను పూర్తిచేశారు. అనంతరం పాల్వంచలోని APRJC గురుకుల కాలేజీలో ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించారు. తరువాత భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసి, 2003 సంవత్సరంలో ఐటీసీ పేపర్ బోర్డ్స్ సంస్థలో ఉద్యోగ జీవితం ప్రారంభించారు. ఉద్యోగంతో పాటు కళా, సాహిత్య రంగాల్లోనూ రమేష్ ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించారు. ఆయన ఒక కవి, రచయిత, గాయకుడు మాత్రమే కాకుండా, ప్రాచీన జానపద కళ అయిన కోలాటంలో ప్రముఖ మాస్టారుగా ప్రసిద్ధి చెందారు. గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ వాటిని కొత్త తరాలకు పరిచయం చేయడంలో ఆయన చేస్తున్న సేవలు ఎంతో ప్రశంసనీయమైనవి. ప్రత్యేకంగా మహిళల సాధికారత కోసం ఆయన చేసిన సేవలు గొప్పవి. ఇప్పటివరకు సుమారు 1500 మంది మహిళలకు ఉచితంగా కోలాటం శిక్షణ ఇచ్చి వారి ప్రతిభను వెలికితీసి, వేదికలపై ప్రదర్శించే అవకాశాలను కల్పించారు. సామాజిక సేవలో కూడా రమేష్ ముందుంటారు. పేదలకు, వృద్ధులకు అవసరమైన సహాయం అందిస్తూ, చదువుకునే పేద విద్యార్థులకు నోట్‌బుక్స్, పుస్తకాలు, స్కూల్ యూనిఫార్మ్ లను అందజేస్తున్నారు. గ్రామీణ క్రీడాకారులకు ఉచితంగా క్రీడా సామాగ్రిని అందించి వారిని ప్రోత్సహిస్తున్నారు. అంతేకాదు, ఇప్పటివరకు 16 సార్లు రక్తదానం చేసి మానవత్వానికి ప్రతీకగా నిలిచారు. సమాజంలో ఆకలితో ఉన్నవారికి అన్నదానం కార్యక్రమాలు నిర్వహిస్తూ సేవా మార్గంలో ముందుకు సాగుతున్నారు. సాహిత్యం, కళ, సమాజ సేవ అనే మూడు రంగాలలోనూ తన ముద్రను వేసుకున్న తోకల రమేష్ నిజమైన సేవాభావి, సాంస్కృతిక కార్యకర్తగా నిలిచారు. ఆయన చేస్తున్న సేవలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తూ, యువతకు ప్రేరణగా మారుతున్నాయి. అటువంటి మహనీయ వ్యక్తిత్వం కలిగిన తోకల రమేష్ సత్కరించడం అంటే ఒక వ్యక్తిని గౌరవించడం మాత్రమే కాదు, సేవా భావాన్ని, కళా సంపదను, మానవతా విలువలను గౌరవించినట్లే. ఆయన మరింత ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ సమాజానికి ఇంకా ఎన్నో సేవలు చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, ఈ సత్కారాన్ని అందజేయడం మనందరికీ గర్వకారణం అని మండల ప్రజలతో పాటు తోటి ఉద్యోగులు కొనియాడారు.



# పేదలనుఆధుకోవడమెలక్షంగ ప్రభుత్వం,,,!!

- **మేడారం ఏరియలొ పర్యటిం చినరాష్టయువజనకాంగ్సేసు,,**
- **మృతుడి దశ దిన కర్మకుహజ రై మృతుడి కుటుంబాన్ని పరామర్శ,,,**
- **ఆర్థిక సహాయం అందించిన రాష్ట్ర యువజనకాంగ్రెస్ ప్రదా న కార్యదర్శి కుంజ సూర్య,,,**
- **ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు,,,,**
- **తొందరగా ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేయాలని కోరారు,,,**

**ఏటూరునాగారం క్రైండిడి9వార్త మార్చి16**



పేదలను ఆధుకోవడమె లక్షంగా కాంగ్రేసు ప్రభుత్వం ముందుకు పోతుంది ప్రతీపేదవాడికి ఇళ్లు నిర్మించి నీడకల్పించాలనె ఉద్దేశ్యంతొ ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్నారు, తాడ్వాయిమండలంలొ ఎక్కడలేనివిధంగా ప్రతీగ్రామం,,ప్రతీవాడలొ ఇందిరమ్మ ఇళ్లు ఉంటుందని తెలిపారు. సోమవారం అనగా ఈరోజున తాడ్వాయి మండలంలోని ఊరట్టం గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్తూరు గ్రామ ములుగు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జాలిగపు జంపయ్య గారి బాబాయ్‌జాలిగపు.భద్రయ్య గారు ఇటీవలకాలంలో మరణించగా,,వారి దశదినకర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి,కుటుంబాన్ని పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపిన తెలంగాణా రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుంజా.సూర్య ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు... ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ..ములుగు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల.భరత్ కుమార్,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శిదేవరనేని నేపాల్ రావు, ఊరట్టం ఉప సర్పంచ్ కాక రంజిత్ , సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చర్ప రవీందర్ , మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దుబాసి సుధాకర్ , వర్డ్ మెంబర్ దేవులపల్లి రాజయ్య , సీనియర్ నాయకులు పోలేబోయిన రాంబాబు , జిల్లా యువజన నాయకులు కన్నెబోయిన.తిరుపతి (మొండన్న),సతీష్, బండి.రమేష్ , చర్ప నేతాజీ , సందీప్ , మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గజ్జల రాజశేఖర్ , సంపత్ , తదితర నాయకులు పాల్గొన్నారు.




# స్త్రీనిధి కార్యకలాపాలపై మంత్రి సీతక్క సమీక్ష

- **అవినీతి, అక్రమాలపై కఠిన చర్యలు తప్పవని టి హెచ్చరిక**

**డీ డీ 9 వార్త, ములుగు :**

మహిళల ఆర్థిక స్వావలంబనకు ముఖ్య వేదికగా నిలిచిన స్త్రీనిధి సంస్థ కార్యకలాపాలపై పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క సోమవారం సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. స్త్రీనిధి ద్వారా మహిళా స్వయం సహాయక సంఘాలకు అందుతున్న రుణ సదుపాయాలు, వాటి పంపిణీ, తిరిగి చెల్లింపుల పరిస్థితి, సంస్థ పురోగతి తదితర అంశాలపై మంత్రి వివరాలు తెలుసుకున్నారు. అధికారులు సమీక్షలో వివరించిన ప్రకారం, గత ఆర్థిక సంవత్సరం (2024-25)లో స్త్రీనిధి ద్వారా రూ.1947 కోట్ల రుణాలు పంపిణీ చేయగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26)లో ఇప్పటికే రూ.2064 కోట్ల రుణాలు మహిళా సంఘాలకు అందజేశారు. తక్కువ సిబ్బంది ఉన్నప్పటికీ రుణ ప్రణాళికలో దాదాపు 90 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు తెలిపారు. గత సంవత్సరం 78 శాతం రికవరీ సాధించగా, ప్రస్తుత సంవత్సరం 72 శాతం రికవరీ నమోదైందని, సెర్ప్ మరియు మెప్మా సిబ్బంది సమన్వయంతో 85 శాతం రికవరీ లక్ష్యంతో క్షేత్రస్థాయిలో చర్యలు కొనసాగుతున్నాయని వివరించారు. స్త్రీనిధి స్థాపన నుంచి ఇప్పటివరకు పారదర్శకంగా పనిచేస్తున్నందున అనేక బ్యాంకులు సంస్థకు రుణాలు ఇవ్వడానికి ముందుకు వస్తున్నాయని అధికారులు తెలిపారు. గతంలో అవకతవకలకు పాల్పడిన 16 మంది సిబ్బందిని తొలగించినట్లు వెల్లడించారు. సిబ్బంది కొరతను దృష్టిలో ఉంచుకుని ఈ సంవత్సరం 163 మంది సిబ్బంది నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని కూడా వివరించారు. అలాగే సెర్ప్ మరియు మెప్మా సిబ్బందికి ప్రగతి ఆధారిత ప్రోత్సాహకాలు (పర్ఫార్మెన్స్ బేస్డ్ ఇన్సెంటివ్) ఇవ్వాలని పాలకవర్గం నిర్ణయించినట్లు తెలిపారు. ఇటీవల కొన్ని పత్రికల్లో స్త్రీనిధి కార్యకలాపాలపై వచ్చిన కథనాలపై మంత్రి సీతక్క ప్రత్యేకంగా చర్చించి, వాటిలో ప్రస్తావించిన అంశాలపై సమగ్ర విచారణ జరిపి పూర్తి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. స్త్రీనిధి నిధులను వ్యక్తిగత అవసరాలకు వినియోగించినట్లు ఎక్కడైనా నిర్ధారణ అయితే సంబంధితులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు. స్త్రీనిధి సంస్థ పేద మహిళలకు ఆర్థిక అండగా నిలుస్తూ వేలాది కుటుంబాల జీవనోపాధిని మెరుగుపరుస్తోందని మంత్రి పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా బలపడితేనే సమాజ అభివృద్ధి సాధ్యమని, ఇందిర మహిళా శక్తి వంటి కార్యక్రమాల ద్వారా మహిళలను ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమాలు అమలు చేస్తున్నదని ఆమె అన్నారు. స్త్రీనిధి కార్యకలాపాలు మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా కొనసాగాలని అధికారులకు మంత్రి సూచించారు. జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో సంస్థపై తప్పుడు ప్రచారాలు జరిగితే వాటిని తక్షణమే ఖండిస్తూ సరైన సమాచారం ప్రజలకు అందించాలని ఆదేశించారు. గ్రామ మరియు పట్టణ స్థాయిలో రుణాలు, రికవరీ నిధుల దుర్వినియోగం జరిగినట్లు తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కూడా స్పష్టం చేశారు. ఈ సమావేశంలో గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ దివ్యా దేవరాజన్, స్త్రీనిధి ఎండీ విద్యాసాగర్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# హెచ్ టి సర్వీసుల మంజూరుకు సింగిల్ విండో వ్యవస్థ

**డీ డీ 9 వార్త, ములుగు :**

వినియోగదారుల హెచ్ టి. 11 కె.వి , 33 కె.వి ఆ పై వోల్టేజి సర్వీసుల మంజూరు వేగవంతం చేయడానికి సింగిల్ విండో వ్యవస్థ ఎంతగానో ఉపయోగ పడుతుందని ములుగు సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ ఆనందం స్పష్టం చేశారు . ఇప్పటి వరకు సింగిల్ విండో ద్వారా 6 హెచ్ టి. 11 కేవీ , 33 కె.వి సర్వీసులు మంజూరు చేశామని చెప్పారు . హెచ్ టి. 11 కె.వి , 33 కె.వి, ఆ పై వోల్టేజి సర్వీసుల మంజూరు వేగవంతం , మరింత సరళీకృతం అయ్యిందని చెప్పారు . హెచ్ టి మానిటర్ సెల్ ను సర్కిల్ ఆఫీస్, కార్పొరేట్ ఆఫీస్ లో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు . ఇందులో భాగంగా 11 కె.వి వోల్టేజి దరఖాస్తులను సర్కిల్ ఆఫీస్ ఏ.డి.ఈ కమర్షియల్ అధికారి మానిటర్ చేస్తారని, అలాగే 33 కె.వి వోల్టేజి, ఆపై వోల్టేజి దరఖాస్తులను ఏ.డి.ఈ కమర్షియల్ కార్పొరేట్ ఆఫీస్ అధికారి మానిటర్ చేస్తారన్నారు . ఈ సింగిల్ విండో కొత్త విధానం వలన మొదట వినియోగదారులు టీజీ ఎంపీడీసీఎల్ పోర్టల్‌లో అవసరమైన పత్రాలతో హెచ్ టి దరఖాస్తులు( టీజీ ఐపాస్ లో నమోదు కానటువంటివి) నమోదు చేసుకున్న తర్వాత కొత్త అప్లికేషన్ నంబర్ ఉత్పన్నమవుతుంది . అలా వచ్చిన కొత్త దరఖాస్తులు టి జి ఎన్ పి డి సి ఎల్ యొక్క సంబంధిత సర్కిల్‌లలో డాష్ బోర్డులో కనిపిస్తుంది. ప్రతిరోజూ ఏ డి ఈ/కమర్షియల్ అధికారులు డాష్ బోర్డుని మానిటర్ చేస్తూ ఉంటారు.. దరఖాస్తు నమోదు చేసుకున్న తర్వాత 11 కె.వి , 33 కె.వి ఆ పై వోల్టేజి దరఖాస్తులు సంబంధిత అధికారులకు ఎస్టిమేట్ల కొరకు పంపించబడుతుందని , ఏ డి ఈ/కమర్షియల్ సర్కిల్ ఆఫీస్ ఫీల్డ్ స్టాఫ్ ఫీజిబిలిటీ కోసం అవసరమైన మౌలిక సదుపాయాల కోసం లొకేషన్‌ను సందర్శిస్తారు. 33 కె.వి మరియు ఆ పై వోల్టేజి ఎస్టిమేట్లను కార్పొరేట్ ఆఫీస్ అధికారులు అనుమతులు ఇస్తారు. ఇక 33 కె.వి ఆ పై వోల్టేజి దరఖాస్తులు అయితే, ఆన్‌లైన్‌లో సంబంధిత సి ఈ/కమర్షియల్ ట్రాన్స్కో హైదరాబాద్ కి ఫీజిబిలిటీ కోసం పంపించబడుతుంది . 11 కె.వి వోల్టేజి దరఖాస్తులు పరిశీలించి ఫీజిబిలిటీ ఉంటె రెండు రోజుల్లో అప్‌లోడ్ చేయబడుతుంది. వివిధ కారణాల వల్ల సాధ్యపడకపోతే, 2 రోజులలోపు ఆ సూచనలు వినియోగదారునికి ఎస్ ఎం ఎస్ రూపేణా పంపబడుతుంది. అలాగే 33 కె.వి, ఆపై వోల్టేజి దరఖాస్తులు పరిశీలించి వాటికీ కావాల్సిన మౌలిక వసతుల ఏర్పాటుకు పొందుపరచిన సమయానుగుణంగా మంజూరు చేయడం జరుగుతుందన్నారు . సింగిల్ విండో వ్యవస్థ వలన త్వరిత గతిన సర్వీసులు మంజూరు అవుతాయని, ప్రతి సారి ఆఫీసులకు రాకుండా ట్రాక్ చేసుకునే సౌకర్యం ఉందని అన్నారు . దీని వలన అత్యంత పారదర్శకత పెరుగుతుందని, వినియోగదారులు దరఖాస్తుల స్థితి గతులను ఎప్పటి కప్పుడు ఎస్ ఎం ఎస్ రూపేణా సమాచారం పంపబడుతుందని వివరించారు.



# రైతు భరోసా వెంటనే చెల్లించాలి

- **సిపిఎం మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి**

**గోవిందరావుపేట, మార్చి 16 ( డి డి 9వార్త ):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా మొత్తాన్ని వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని సిపిఎం పార్టీ గోవిందరావుపేట మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం గోవిందరావుపేట మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు సభలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటూ రైతు వ్యతిరేక విధానాలు అమలు చేస్తోందని విమర్శించారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో పంట దిగుబడి గణనీయంగా తగ్గిపోయిందని, ఎకరాకు 15 నుంచి 20 బస్తాలు మాత్రమే పండించారని తెలిపారు. రైతులు పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగి రాని పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే రైతులు ప్రభుత్వ, ప్రైవేటు అప్పుల ఊబిలో కూరుకుపోయారని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చే రైతు భరోసా కొంతమేర రైతులకు ఉపశమనం కలిగిస్తుందని ఆశించినప్పటికీ ఇప్పటివరకు రైతుల ఖాతాల్లో జమ చేయకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. గత రబీ సీజన్‌లో వడగళ్ల వానలతో రైతులు తీవ్రంగా నష్టపోయారని, ప్రభుత్వం కనీసం నష్టపరిహారం కూడా అందించలేదని ఆరోపించారు. ఎకరాకు రూ.10 వేల నష్టపరిహారం ఇస్తామని హామీ ఇచ్చినా ఇప్పటివరకు అమలు చేయలేదని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే రైతు భరోసా మొత్తాన్ని రైతుల అకౌంట్లలో జమ చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతాంగ సమస్యల పరిష్కారం కోసం రైతు భరోసా జమ చేసే వరకు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ నాయకులు గుండు రామస్వామి, కాప కోటేశ్వరరావు, సోలపురం రాజు రెడ్డి, గుండు లెనిన్, నిమ్మల బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక రవాణాపై పోలీసుల ఉక్కుపాదం

- **ఇసుక ట్రాక్టర్ల పట్టివేత నిందితులపై కేసు నమోదు.**

**చిట్యాల మార్చి 16 (డి డి 9 వార్త )**

చిట్యాల మండల పరిధిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. చిట్యాల ఎస్సై ఆదేశాల మేరకు సోమవారం ఉదయం నిర్వహించిన వేర్వేరు తనిఖీల్లో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ తనిఖీల్లో కాళ్వపల్లి వైపు నుండి వస్తున్న రెండు ఇసుక లోడ్ ట్రాక్టర్లను పరిశీలించగా, ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా మానేరు వాగు నుండి దొంగతనంగా ఇసుకను తరలిస్తున్నట్లు గుర్తించారు. స్వాధీనం చేసుకున్న రెండు ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్‌కు తరలించి, నిందితులపై సంబంధిత సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు ఎస్.ఐ సతీష్ వెల్లడించారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, నిరంతరం నిఘా కొనసాగుతుందని ఎస్.ఐ హెచ్చరించారు.





## మద్దులపల్లిలో గాలికుంటు టీకాలు

**మహాదేవపూర్ మార్చి 16 (డి డి 9 వార్త)**

భూపాలపల్లి జిల్లా మహాదేవ్‌పూర్ మండలంలోని మద్దులపల్లి గ్రామంలో జాతీయ పశు వ్యాధి నియంత్రణ కార్యక్రమం లో భాగంగా 8వ విడత గాలికుంటు నివారణ టీకా కార్యక్రమం పశు వైద్యుడు రాజబాబు పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెల్పుల సరిత పశువుల ఆరోగ్యంపై రైతులకు అవగాహన కార్యక్రమాలు, ఫర్టిలిటీ క్యాంపులు నిర్వహించాలని సూచించారు. గ్రామంలో పశువుల చికిత్స సౌకర్యాలు, కృత్రిమ గర్భధారణ సేవలు, పచ్చి గడ్డి విత్తనాల అందుబాటు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో మొత్తం 116 పశువులకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తిరుపతి, లక్ష్మణ్, సంతోష్, ముదాస్సిర్, ఉపసర్పంచ్ లచ్చిరెడ్డి, రైతులు సమ్మయ్య, బానేష్, ఓదేలు పాల్గొన్నారు.

## ఇప్పలగుంపు గ్రామ రహదారిపై కూలిన వంతెన పునర్నిర్మాణం చేయాలని ప్రజావాణిలో వినతి

**మణుగూరు. మార్చి 16(డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు మండలం,పగిడేరు గ్రామ పంచాయతీ పరిధిలోని ఇప్పలగుంపు గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిపై కూలిపోయిన వంతెనను పునర్నిర్మాణం చేయాలని గ్రామస్థులు సోమవారం నిర్వహించిన ప్రజావాణి, ప్రజాదర్బార్ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విద్యా చందన, ఐటీడీఏ ఏపీవో డేవిడ్ రాజుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ.. తమ గ్రామంలో సుమారు 80 గిరిజన కుటుంబాలు గత 50 సంవత్సరాలుగా నివసిస్తూ పోడు వ్యవసాయం ఆధారంగా జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. ఇప్పలగుంపు గ్రామం నుంచి పగడేరు గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి తమకు ఏకైక రవాణా మార్గమని చెప్పారు. ఈ మార్గం ద్వారానే పిల్లలు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లడం జరుగుతుందని, అలాగే గ్రామస్తులు నిత్యావసర వస్తువుల కొనుగోలు మరియు అత్యవసర వైద్య సేవల కోసం ఇదే రహదారిని వినియోగిస్తున్నారని పేర్కొన్నారు.గతంలో కురిసిన భారీ వర్షాల కారణంగా ప్రధాన రహదారిపై ఉన్న వంతెన తీవ్రంగా దెబ్బ తిని కుంగిపోయిందని తెలిపారు. ప్రస్తుతం ఆ వంతెన రోజురోజుకు మరింత కూలిపోతూ ప్రమాదకరంగా మారిందని చెప్పారు. రాబోయే వర్షాకాలంలో వంతెన పూర్తిగా కూలిపోయే అవకాశం ఉండడంతో గ్రామం బాహ్య ప్రపంచంతో సంబంధం కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్ల సంబంధిత అధికారులు స్పందించి ఇప్పలగుంపు గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న వంతెనను అత్యవసరంగా పునర్నిర్మాణం చేయాలని గ్రామస్థులు కోరారు.



# మేడారంలో వ్యర్థాలుతిని గొర్రెలుదుర్మరణం,,,!!

- **భక్తులుతినగ మిగిలినవ్యర్థా లు తొలగించలె,,,**
- **200గొర్రెలుమేడారం ఏరీయ కు మేతకొచ్చెను,,,**
- **100 గొర్రెలు మృతిచెందగ మరొక50 గొర్రెలుఅస్వస్థత**
- **మహబూబ్ నగర్ జిల్లామార్చె ల్ మండలమని యజమాను లు తెలిపె,,,**
- **భాదితులపై చర్యలు తీసుకు ని పరిహారం ఇవ్వాలని కోరె,,**

**ఏటూరునాగారం క్రైం డిడి9వార్త మార్చి 16**





మేడారం ఏరియాలో మేతకోసం వచ్చిన గొర్రెల్లో వ్యర్థాలు తిని గొర్రెలు దుర్మరణం చెందిన సంఘటన కలకలం రేపింది,,వివరాలోకి వెలితె కొద్దిరోజులుగా మేడారం జాతరపరిసరాలలో చాలాగొర్లగుంపు మేత మేస్తున్నాయి జంపన్నవాగు,,చిలకలగుట్ట,,రెడ్డిగూడెం ఊరట్టం రెడ్డిగూడె వెల్లెరేడుకు సమీపంలోని పొలాల్లో రోజంతామేత మేయగ సాయంత్రంకాగానె పొలాలోనె గుంపుచుట్టు జాలివేసి తాముకూడ ఆ గుంపువద్దనె నిద్రిస్తున్నామని యుజమానులు తెలిపారు ఆదివారం రోజంతా మేతమేయగ రాత్రికి గుంపుచేశాము సోమవారం ఉదయం చేడగానె వ్యర్థాలు తిన్నవి తిన్నట్లుగా పొట్టలు ఉబ్బిన 100దాక దుర్మరణం చెందాయి మరొక 50 అస్వస్థతకు గురైనాయని తెలిపారు మహబూబ్నగర్ జిల్లామార్చెల్ మండలమని వారంక్రితం మేడారం ఏరియాకు గొర్రెలను మేపేందుకు తోలుకుని వచ్చామన్నారు,

**బాదితులపై కఠినచర్యలు తీసుకోవాలె,,,!!**

గొర్రెలు మృత్యువాతపడుటకు కారకులైన అధికారులపై కఠినమైన చర్యాలు తీసుకోవాలని కోరారు అంతె కాకుండా జాతరకు వచ్చినభక్తులు తినగా మిగిలిన వ్యర్థాలను తొలగించకుండా అధికారులు పారిశుద్య పనులు చేయించక పోవడమె కారణమని ఆరోపించారు ఈరోజు గొర్రెలు మృతిచెందాయి ఇంకొకరోజు ఈ ఏరియ పశువుల మృతిచెందుతాయి రైతులునష్ట పోవల్సిందేనా? అనిప్రశ్నించారు ఇదేక్కడి న్యాయం అన్నారు,

**నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలె,,,!!**

గొర్రెలను పెంపకమె ప్రధానవృత్తిగా జీవించుతున్న యాదవుల కుటుంబాలు గొర్రెల మృతితొ తాముబాగా నష్ట పోయామని కన్నీటిపర్యంతమయ్యారు, మృతిచెందిన గొర్రెలకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని గొర్రెలబాదితులు కోరారు.

## టెస్కో టెండర్ విధానం వెంటనే రద్దు చేయాలి

- **పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్**

**భూపాలపల్లి మార్చి 16, ( డీడీ 9 వార్త )**

తెలంగాణ రాష్ట్రంలో వేలాది కుటుంబాలకు జీవనాధారమైన చేనేత పరిశ్రమ ప్రస్తుతం సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని భూపాలపల్లి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్ అన్నారు. టెస్కో అమలు చేస్తున్న టెండర్ విధానం వల్ల చేనేత కార్మికులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. టెండర్ విధానం కారణంగా ధరల పోటీ పెరిగి మధ్యవర్తులు తక్కువ ధరలకు టెండర్‌లు పొందుతున్నారని తెలిపారు. దీని ప్రభావం నేరుగా చేనేత కార్మికులపై పడుతూ వారికి దక్కాల్సిన కూలి తగ్గిపోతుందని ఆయన పేర్కొన్నారు. కష్టపడి పనిచేసే కార్మికులకు తగిన పారితోషికం అందక వారి జీవనోపాధి సంక్షోభంలో పడుతోందని అన్నారు. టెండర్ విధానం వల్ల మధ్యవర్తులు, పెద్ద కాంట్రాక్టర్ల ప్రాధాన్యం పెరిగి చేనేత కార్మికులు నేరుగా ప్రభుత్వ సంస్థలతో పనిచేసే అవకాశాలు తగ్గిపోతున్నాయని తెలిపారు. చిన్న చేనేత సహకార సంఘాలు పోటీలో నిలబడలేక ఆర్థికంగా దెబ్బతింటున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సరైన ఆదాయం లేకపోవడం వల్ల యువత చేనేత వృత్తి నుంచి దూరమవుతున్నారని, ఇది కొనసాగితే సంప్రదాయ చేనేత వృత్తి క్రమంగా కనుమరుగయ్యే ప్రమాదం ఉందని క్యాతం సతీష్ కుమార్ హెచ్చరించారు. ప్రభుత్వం టెస్కో టెండర్ విధానాన్ని వెంటనే పునఃపరిశీలించి చేనేత కార్మికులకు న్యాయమైన ధరలు కల్పించడంతో పాటు చేనేత సహకార సంఘాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరుతూ,చేనేత పరిశ్రమను కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.



## నేడు,గాంధీనగర్ గ్రామంలో ఉచిత కంటి పరీక్షల శిబిరం

- **సర్పంచ్ బానోతు నిర్మల వెంకన్న**

**గోవిందరావుపేట, మార్చి 16 (డి డి 9 వార్త)**

మండలంలోని గాంధీనగర్ గ్రామంలో ఉచిత కంటి పరీక్షల శిబిరం నిర్వహించనున్నట్లు గ్రామ సర్పంచ్ బానోతు నిర్మల వెంకన్న తెలిపారు. హన్మకొండకు చెందిన శరత్ మాక్సిజన్ ఐ హాస్పిటల్ వైద్యుల ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. మార్చి 17, (నేడు) మంగళవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు గ్రామంలోని గాంధీనగర్ లో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కంటి ఆరోగ్యాన్ని పరీక్షించుకోవాలని కోరారు. ఈ శిబిరానికి వచ్చే వారు తప్పనిసరిగా ఆధార్ కార్డు మరియు సెల్‌ఫోన్ నంబర్ తీసుకుని రావాలని సూచించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఈ వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని సర్పంచ్ బానోతు నిర్మల వెంకన్న కోరారు.

